# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 04 మే, 2024, పేజీలు 06


## ఎన్నికల నిర్వహణలో

### అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి

❖ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2 లో

## ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేపట్టాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




## ఎన్నికల ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుని వినియోగించుకోవాలి - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 మే సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 005 ఆసిఫాబాద్ నియోజక వర్గంలో విధులు నిర్వహించే ఉద్యోగుల కొరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు జిల్లా కేంద్రంలోని రాజస్వ మండలాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, రాజస్వమండలాధికారి లోకేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈనెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుని ఈ కేంద్రంలో వినియోగించుకోవాలని తెలిపారు. మొత్తం 2420 మంది ఉద్యోగులు ఈ ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటరు. ఫెసిలిటేషన్ కేంద్రంలో విధులు నిర్వహించే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్లు,ఉద్యోగులు,ఎన్నికలసిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగిన రెండవ విడత ఈవిఎంల ర్యాండమైజేషన్ సమీక్ష సమావేశం

**అదిలాబాద్ మే 03 సూర్య మేజర్ న్యూస్,**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా, సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ సమక్షంలో ఈవీఎం ల రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను గురువారం రాత్రి పూర్తి చేశారు. శుకరవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ జరిపారు. పార్లమెంటు సెగ్మెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2220 పోలింగ్ కేంద్రాలకు కేటాయించే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, తెరపై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను అభ్యర్థులు, ఆయా





పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే పార్లమెంటు పరిధిలోని అదిలాబాద్, బోథ్, నిర్మల్, ముదోల్, ఆసిఫాబాద్, సిర్పూర్, ఖానాపూర్ శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, సూచించారు.ఇప్పటికే ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వాటిని భద్రపర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొత్తం 2220 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 35 శాతం వి.వి.ప్యాట్ లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో వినోద్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ,మే 3, సూర్య మేజర్ న్యూస్**



కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో సీఎంఆర్, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, మిలర్లతో ఆయన వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ప్రతి మిల్లరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సీఎంఆర్ మిల్లింగ్, ధాన్యం కొనుగోళ్లపై మిలర్ల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ఓ నందిత, డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ, డిఆర్ డిఓ విజయలక్ష్మి, డీసీవో నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా మార్కెటింగ్ ఏడీ ఆశ్వాక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు .. ఎందుకిలా?

- రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల ఎదురుచూపులు
- కుమార్తెల వివాహాలు చేసి దరఖాస్తు చేసుకున్నా అందని సాయం
- ఏడాదిన్నర క్రితం అర్జీలు కూడా పరిష్కారానికి నోచుకోని వైనం
- నాలుగు నెలలుగా పూర్తిగా నిలిచిన చెల్లింపుల ప్రక్రియ
- పెండింగ్లో సగం వాటా బీసీ, ఈబీసీలదే
- ప్రభుత్వం మారడంతో బకాయిలు వస్తాయో? లేదో? అన్నసందిగ్ధంలో లబ్దిదారులు
- నిధుల విడుదలలోనూ జాప్యం
- పేదలకు తప్పని ఎదురుచూపులు




ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఆషామాషీ కాదు. సవాలక్ష ఖర్చులుంటాయి. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లంటే భారమే మరి. అందుకే అలాంటి ఆడపిల్లల తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. అంతా సవ్యంగానే జరుగుతున్నా.. ఇటీవల చెక్కుల పంపిణీలో ఆలస్యం జరుగుతుండటంతో లబ్ధిదారుల్లో నిరాశ మొదలైంది. ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు వస్తే ఆసరాగా ఉంటుందని భావించే తల్లిదండ్రులు చెక్కులు రాక ఇబ్బందులు పడుతున్నారు.

**అదిలాబాద్ మే 03 సూర్య మేజర్ న్యూస్.** నేరడిగొండ మండలానికి చెందిన లారి డ్రైవర్ జహీర్,తన ఆడబిడ్డ నేహా నౌషిన్ వివాహం గత సంవత్సరం 2023 జూన్లో వివాహం చేశాడు. వివాహానికి ఆర్థిక సాయం కోసం షాదీముబారక్ పథకం కింద గత ఏడాది ఆగస్టులో దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు సదరు దరఖాస్తు తహసిల్దార్ కార్యాలయంలో పెండిగ్ లో ఉంది. సంబందిత తహసీల్దార్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నా సరైన సమాధానం మాత్రం లభించడం లేదు. ఇది ఒక్క జహీర్ సమస్య కాదు..జిల్లాలో వందలాది మంది నిరుపేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్య. దేవుడు వరం ఇచ్చినా... పూజారి కరుణించని చందంగా తయారైంది షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాల పరిస్థితి. ఉన్నతాధికారుల ఉదాసీనవైఖరితో నిరుపేద ఆడబిడ్డల ఆర్థిక చేయూతకు గ్రహణం పడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సర్కారు సాయంపై గంపెడాశతో అప్పో సప్పో చేసి ఆడబిడ్డల పెళ్లిల్లు చేస్తున్న పేద కుటుంబాలు మరింత ఆర్థికంగా చితికిపోతున్నాయి. ఏడాది గడిస్తే కానీ ఆర్థిక సాయం అందే పరిస్థితి కానరావడం లేదు. ప్రధానంగా దరఖాస్తులపై క్షేత్ర స్థాయి విచారణ రెవెన్యూ యంత్రాంగానికి గుదిబండగా తయారైంది.

### పరిస్థితి ఇలా...

అదిలాబాద్ డివిజన్ పరిధిలో షాదీముబారక్ కల్యాణలక్ష్మి దరఖాస్తులు వెయ్యికి పైగా పెండింగ్‌లో ఉన్నాయి.వాటి విషయంలో అధికారులు దృష్టి పెట్టక పోవడం కొసమెరుపు.

కళ్యాణలక్ష్మి 728 దరఖాస్తులకు గాను122 దరఖాస్తులు,మంజూరు అయ్యాయి,మిగతావి పెండింగ్ లో ఉన్నాయి.అదేవిధంగా శాది ముబారక్,278 దరఖాస్తులకు గాను 2 మాత్రమే మంజూరు అయ్యాయి,కల్యాణలక్ష్మి,శాది ముబారక్,పథకాలు తెలంగాణ రాష్ట్రం లోని నిరుపేద (దళిత, గిరిజన, బీసీ, ఓబీసీ కులాలకు చెందిన) యువతుల వివాహాల కోసం రూ.1,00,116 చొప్పున ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, అక్టోబర్ 2న ప్రవేశపెట్టిన పథకం.2017, మార్చి 13న ప్రవేశపెట్టిన 2017-18 తెలంగాణ బడ్జెట్ లో ఈ పథక ఆర్థిక సాయాన్ని రూ.51వేల నుండి రూ.75,116 లకు పెంచారు. 2018, మార్చి 19న రూ.1,00,116 కు పెంచారు.దివ్యాంగ ఆడబిడ్డలకు రూ.1,25,016 అందజేస్తోంది.

ఒకవైపు వీఆర్వోలను ఇతర శాఖలకు బదిలీ చేయడం,సిబ్బంది కొరత కారణంగా మారుతోంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది ప్రభుత్వ భూముల పరిరక్షణ, ధ్రువీకరణ పత్రాల జారీ, పింఛన్లు ఇతరత్రా విధుల్లో బిజీబిజీగా ఉండటంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులపై నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. ఇదిలా ఉండగా... ఇప్పటికే క్షేత్ర స్థాయి విచారణ పూర్తయినా మిగితా ప్రక్రియ కూడా నత్తకు నడక నేర్పిస్తోందనడం నిర్వివాదంశం.

### వెంటాడుతున్న నిధుల కొరత

ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను గ్రీన్ చానల్ కింద ప్రకటించినా నిధుల కొరత వెంటాడుతోంది. బడ్జెట్‌లో పథకాలకు కేటాయింపులు ఘనంగా ఉన్నా.. ఆమలులో మాత్రం పథకం చుక్కలు చూపిస్తోంది. క్షేత్ర స్థాయి విచారణ అనంతం ఆర్థిక సాయం మంజూరైనా... ట్రెజరీ బిల్లుల పెండింగ్‌లో పడిపోతున్నాయి. ప్రభుత్వ సాయం అందితే పెళ్లికి చేసిన అప్పులు తీర్చాలని భావిస్తున్న తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతోంది. పేదింటి బిడ్డలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో శ్రీకారం చుట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన వధువులకు రూ. 1,00,116 సాయంగా అందజేస్తున్నారు.

### కార్యాలయాల చూట్టూ...

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు సంబంధిత తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా ప్రభుత్వ సాయం అందలేదని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. దరఖాస్తులు తమ వద్ద పెండింగ్‌లో లేవని అధికారులు పేర్కొంటుండటంతో స్థానిక ఎమ్మెల్యేల వద్దకు పరుగులు చేస్తున్నారు.

### మూలన పడ్డ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడ్డాక నిరుపేద ఆడపడుచులకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారం, ఇస్తామని హామీ ఇచ్చిన, ప్రభుత్వం ఏర్పడిన ఇదివరకు ఇట్టి హామి పై దృష్టి సారించకపోవడం కోసమెరపని పలువురు అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలను నెరవేస్తారో లేదో అని ఎదురు చూడక తప్పదు.

# అక్రమ మద్యం పట్టివేత

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని ఏర్వ చింతల్ గ్రామంలో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తి బెల్ట్ షాపు నుండి 5 కాటన్ ల బీర్లు మరియు 60 క్వాటర్ ల మద్యం పట్టుకోవడం జరిగినది అని ఎస్సై లింబాద్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి మద్యం విలువ సుమారు 22,850/- రూపయల విలువ వుంటుంది అని, ఇట్టి వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై తెలిపారు, ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ... సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కాగజ్ నగర్, మే 03, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవాలని సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 001 సిర్పూర్ నియోజక వర్గంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, అత్యవసర సర్వీసు ఉద్యోగుల కొరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునేందుకు కాగజ్నగర్ రాజస్వ మండలాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను సిర్పూర్ నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ, కాగజ్ నగర్ రాజస్వ మండలాధికారి కాశబోయిన సురేష్ తో కలిసి పరిశీలించారు. ఈనెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుని ఈ కేంద్రంలో వినియోగించుకోవాలని తెలిపారు. మొత్తం 1400 మంది ఉద్యోగులు ఈ ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో విధులు నిర్వహించే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మండల నాయకులు

**కడెం,మే 3, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజవర్గంఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖానాపూర్‌లోని ఎంఎల్ఏ ఆఫీసులో ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ గత వైస్ ప్రెసిడెంట్ , ప్రస్తుత డైరెక్టర్ ఏట్టెం దేవన్న యాదవ్,ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డ్ మెంబర్లు,యువకులు ఖానాపూర్ క్యాంప్ ఆఫీసులో పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ వెంట కాంగ్రెస్ పార్టీ మండల లీడర్ ముసుకు రాజేందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కే రాజేశ్వర్ , పురపాటి రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కసుల భూమన్న , పడాల లింగన్న, బొంగు గంగాధర్ గౌడ్,తరి శంకర్,లక్కవతల నారాయణ ,రాజేశ్వర్,గోస్కుల మల్లేష్, కుర్ర గంగ మల్లు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం కాంగ్రెస్‌లో చేరిక

**మందమర్రి టౌన్, మే 3, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ సమక్షంలో మందమర్రికి చెందిన కురుమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం బీఆర్ఎస్‌ను వీడి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ గుంట శ్రీశైలంకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు నచ్చి కాంగ్రెస్‌లో చేరానని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, బడుగు బలహీనవర్గాలకు, దళితులకు ఆదివాసులకు సముచిత స్థానం కల్పిస్తూ,వారి అభ్యున్నతికై కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని, నిత్యం ప్రజల సంక్షేమం కోసం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పని చేస్తుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఎంపీ అభ్యర్థిగా గెలిస్తే పార్లమెంట్ లో అభివృద్ధి జరుగుతుందని, వంశీ గెలుపు కోసం ఒక సైనికుడిలా పనిచేస్తానని శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, దుర్గం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 3మే సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కాగజ్నగర్లో బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగ సభకు జిల్లాలోని పార్టీ నాయకులు, ప్రజలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్.. ఇన్చార్జి అలిజాపూర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బోనగిరి సతీశ్ బాబు, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, బిజెపి జిల్లా కో కన్వీనర్ మయూర్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినాథ్, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సిద్దంశెట్టి సుహాసినితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11.00 గంటలకు కాగజ్నగర్లోని ఎస్పీఎం.. గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్షా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. గత 10 సంవత్సరాల నరేంద్ర మోదీ పరిపాలనపై దేశ ప్రజలు. అమితమైన విశ్వాసంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు బూటమనమి. ఎన్నికల్లో ప్రజా విద్రోహానికి పాల్పడి ప్రజలను నయవంచన చేశారని ఆరోపించారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు సరియైన గుణపాఠం చె ప్తారన్నారు. రాష్ట్ర చరిత్రలో కేవలం 4 మాసాల్లో ప్రజాగ్రహానికి ఏ పార్టీ గురికాలేదన్నారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజెపి 12 స్థానాల ను కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు.అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థి విజయం సాధిస్తారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన కారణంగా ప్రజలు బిజెపికి గొప్ప మెజార్టీ కట్టబెట్టనున్నారన్నారు.. రాష్ట్రంలో 10 సంవత్సరాల బీఆర్ఎస్ నియంత పాలనను భరించలేక ఆ పార్టీకి సరియైన గుణపాఠం చెప్పారన్నారు. బీఆర్ఎస్ అవినీతికి అంతులేదని, ఆ పార్టీ నేతలపై అనేక క్రిమినల్ కేసులు ఎదర్కొంటున్నారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ గురించి ఆలోచించవద్దని, కేంద్రంలో కాంగ్రెస్ ఎట్టిపరిస్థితుల్లో వచ్చేది లేదని తెలిపారు. బిజెపి గెలుపుకోసం కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు సత్యనారాయణ, ప్రసాద్ గౌడ్, బొమ్మెన శ్రావణ్ గౌడ్తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలి

**- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలి- బెల్లంపల్లి ఎ.సి.పి ఏ. రవికుమార్**

**బెల్లంపల్లి, మే 3, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు, మంచిర్యాల జిల్లా డిసిపి అశోక్ మరియు బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి టౌన్ పరిధిలో శు క్ర వారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా, ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా బెల్లంపల్లి పట్టణంలో పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎ.సి.పి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించుకుని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిశ్రా,బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి 1 టౌన్ ఎస్సై రమేష్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ డి.రమేష్, తాల్లగురిజాల ఎస్ఐ నరేష్ లతో , పాటు 50 మంది కేంద్ర బలగాలు( బి ఎస్ ఎఫ్) బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం




**భైంసా,మే 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం పాఠశాల పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 10/10 జిపిఎ సాధించినందుకు గాను వారిని,వారి తల్లిదండ్రులను శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం ప్రబంధకారినీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ హిందూర్ విభాగ్ కార్యవహ రాజుల్వార్ దిగంబర్,విభాగ్ శైక్ష నిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్,ప్రభంధకారిని అధ్యక్షులు రమేష్ మాశెట్టివార్,సమితి అధ్యక్షులు శైలేష్ మాశెట్టివార్,ఉపాధ్యక్షులు మెంచు గంగయ్య,పాఠశాల కార్యదర్శి కటకం సాయినాథ్,సమితి సభ్యులు బాలాజీ ఎర్రావార్,సభ్యులు చౌండి రాజేశ్వర్,మోహన్ బచ్చువార్,పాఠశాల ప్రధానాచార్యులు బండేల దేవేందర్, పాఠశాల ఇంగ్లీష్ మీడియం అకాడమీ ఇన్చార్జి సట్ల పోతన్న,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిజేఎల్ఏ రాష్ట్ర కోశాధికారి నాయిని శ్రీనివాస్**

**ఆసిఫాబాద్ 3 మే సూర్య మేజర్ న్యూస్**

అందుకు వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి నాయిని శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని చైతన్య కళాశాలలో జిజేఎల్ఏ, ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో జిజెఎల్ఏ జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి అధ్యక్షతన ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులకు ఎంఎస్ఎన్ లాబరేటరీస్ సంస్థ వారు నిర్వహించిన "ఉద్యోగంతో పాటు ఉచిత డిగ్రీ" ప్రవేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్థ వారు నిర్వహించిన పరీక్షలు ఇంటర్వ్యూలకు 80 మంది హాజరు కాగా 14 మంది ఉచిత విద్య ఉద్యోగానికి ఎంపికైనట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సంధి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం భవిష్యత్తులో తమ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ ఉషారాణి, ఇంపాక్ట్ సంస్థ నిర్వాహకులు ధర్మపురి వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, జిజెఎల్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల్కార్ శ్రీనివాస్, నాయకులు రాజమౌళి, చంద్రయ్య, సత్యనారాయణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవం పురస్కరించుకొని, తల సేమియా వ్యాదిపై వారం రోజుల అవగాహన సదస్సులు






**మంచిర్యాల టౌన్, మే 3, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విధ్యార్థినులకు తలస్సెమియా వ్యాదిపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. డా. హరీష్ చంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ తలస్సెమియా, సికిల్ సెల్ వ్యాధిని నివారించుటకు పెళ్ళికి ముందు హెచ్బిఏ2 రక్త పరీక్షలు చేసుకొని, ఈ వ్యాదిని పూర్తిగా నివారించవచ్చు,ఇద్దరు వ్యాది వాహకాలు పెళ్లి చేసుకోకూడదు,ఒక్కరు క్యారియర్,ఒక్కరు నార్మన్ వాళ్ళు పెళ్లి చేసుకుంటే వారికి నార్మల్ పిల్లలు పుడతారు,ఒక్కవేల ఇద్దరు క్యారియర్స్ పెళ్లి చేసుకుంటే పుట్టబోయే సంతానము 50% మంచి పిల్లలు జన్మిస్తారు,25% వ్యాది వాహకలు జన్మిస్తారు,25% వ్యాది గ్రస్తులు జన్మిస్తారని అన్నారు.వ్యాది గ్రస్తులకు ప్రతి 15 రోజులకు ఒక్కసారి జీవితాంతం రక్తం ఎక్కించాలని మెడికల్ నిబందనలు పాటించాలని తెలిపారు. ఈ నర్సింగ్ విద్యార్థులు వారి బందువులు పెళ్ళికి ముందు వాచ్బిఏ2 రక్త పరీక్షలు చేసుకిని వ్యాదిని పూర్తిగా నివారించాలని అన్నారు. ఈ సందర్బంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తలస్సెమియా వ్యాది గ్రస్తులు హిమోగ్లోబిన్ 9.5 గ్రా. మెంటైన్ చేయాలని ఖరిదైనా ఇరాన్ కిలేషన్ థెరఫీ మందులు వాడాలని అన్నారు.ఆరోగ్యశ్రీ పతకం ద్వారా మందులు ఉచితంగా అందచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్బంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా మేనేజింగ్ కమిటి సభ్యులు,తలస్సెమియా ట్రాన్స్ఫ్యుషన్ సెంటర్ ఇంచార్జీ కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తలస్సెమియా వ్యాది పూర్తిగా నయం అవడానికి అదునాతనమైన బోన్ మ్యారో మార్పిడి ద్వారా వ్యాది పూర్తిగా నయం అవుతుందని అన్నారు. పేషెంటు తోబుట్టువుల ద్వారా (అన్న తమ్ములు, అక్క చెల్లెళ్ళు) ములుగా సేకరించి బోన్ మ్యారో మార్పిడి చేయడం జరుగుతుంది.ఇప్పటి వరకు మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటిలో వైద్యం పొందుతున్న 6 మంది పేషెంట్లకు బోన్ మ్యారో మార్పిడి ద్వారా వ్యాది నయం చేయడం జరిగిందని అన్నారు.ప్రతి పేషెంటు ముందుకు వచ్చి బోన్ మ్యారో మార్పిడి చేసుకోవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఫాతిమా జూలియట్,వైస్ ప్రిన్సిపల్ సుజాత,లెక్చరర్ పద్మ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్,కోశాదికారి కె. సత్యపాల్ రెడ్డి,మేనేజ్మెంట్ కమిటి సభ్యులు, తలస్సెమియా ట్రాన్స్ఫ్యుషన్ సెంటర్ ఇంచార్జీ చుంచు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన అక్క పాక తిరుపతి

**బెల్లంపల్లి టౌన్, 3 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లిలో శుక్రవారం టిడిపి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన పెద్దపల్లి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి అక్కపాక తిరుపతి ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో 25 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తూ వచ్చానని, ఈ ప్రాంతంలో ప్రజలకు రాజకీయం అంటే ఏంటిదో ప్రజలకు తెలియజేసింది స్వర్గీయ తారక రామారావు చంద్రబాబు నాయుడు అని, తెలుగుదేశం చేసిన పనులు ఈ రాష్ట్రంలో ఎవరు చేయలేదని ఈ ప్రాంత అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ, ఎంతో సేవ చేసిందని, కార్మికులకు అన్ని హక్కులు కల్పించింది, ఒక్క తెలుగుదేశం పార్టీ అని, అందుకే ఆ పార్టీలో పనిచేసిన నన్ను, పెద్దపల్లి స్వతంత్ర అభ్యర్థిగా నిలుచున్న నన్ను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ,ప్రజలను కోరుచున్నాను నన్ను, మీ అమూల్యమైన ఓటు నాకు వేసిన తెలుగుదేశం పార్టీకి వేసినట్టని ఆయన అన్నారు. నా గెలుపుకు మీరు కృషి చేస్తే నేను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టి మణి రామ్ సింగ్ గద్దల నారాయణ సానరత్నం టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి

## ❖ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**మంచిర్యాల ప్రతినిధి,03మే, 2సూర్య మేజర్ న్యూస్ :** లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.), పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్ కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ర్యాండమైజేషన్ చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి. అశోక్‌కుమార్‌తో కలిసి మంచిర్యాల, చెన్నూర్ శాసనసభ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వి.రాములు, డి.చంద్రకళ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం.ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉ ండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున ఈ.సి.ఐ.ఎల్, కంపెనీ నుండి జిల్లాకు చేరుకున్న 1 వేయి 800 అదనపు బ్యాలెట్ యూనిట్లతో పాటు పాతవి 88లో 12 యంత్రాలలో సమస్య ఉన్నందున మిగిలిన 76 ఈ.వి.ఎం.లను కలుపుకొని ర్యాండమైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో ప్రథమ స్థాయి పరిశీలన పూర్తి చేసి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గానికి 575, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గానికి 575, 004- మంచిర్యాల నియోజకవర్గానికి 726 కేటాయించడం జరిగిందని, ఆయా సెగ్మెంట్లకు కేటాయించిన ప్రకారంగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు మధ్య తరలించి స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్,జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని,6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ.వి.ఎం. గోదాములో భద్రత పరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ర్యాండమైజేషన్ ప్రకారం అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈ.వి.ఎం.ల తరలింపు, భద్రపర్చడం, పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూమ్లను తరలించి భద్రపరిచే ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రమేయం ఉంటుందని తెలిపారు.



అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. అశోక్‌కుమార్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు-2024లో నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కొరకు అదనపు ఎలక్ట్రానిక్ పోలింగ్ యంత్రాల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, ఈ నెల 6వ తేదీ వరకు కమీషనింగ్ జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన ప్రత్యేక బృందాలు, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని, పోలింగ్ సిబ్బంది సంఖ్య కూడా సరిపడా ఉందని తెలిపారు. 85 సం॥ల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు అవకాశం కల్పించిన హోమ్ ఓటింగ్ కొరకు వచ్చిన దరఖాస్తులను ఎన్నికల నిబంధనల మేరకు పరిశీలించి 106 మంది వయోవృద్ధులు, 216 మంది దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించడం జరిగిందని, ఈ నెల 8వ తేదీ వరకు జరుగనున్న హోమ్ ఓటింగ్ లో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకోని వారికి 8వ తేదీ రోజున 2వ సారి అవకాశం కల్పించడం జరుగుతుందని, అప్పుడు కూడా లేని వారు ఓటు హక్కు వినియోగించుకోలేరని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు కేటాయించబడిన వారికి సాఫ్ట్‌వేర్ సహాయంతో వివరాలు సేకరించి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని, ఇందు కొరకు జిల్లాలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నా, లేకున్నా ఎస్.ఎం.ఎస్. ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. అభ్యర్థులు పోలింగ్ రోజు నుండి కౌంటింగ్ రోజు వరకు కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించాలనుకుంటే ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మీడియా ప్రతినిధులకు సైతం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన 741 పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలతో పాటు వేసవి దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, సువిధ ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి అనుమతులు జారీ చేయడం జరుగుతుందని, సి-విజిల్ ద్వారా నిబంధనల ఉల్లంఘన, ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను 100 నిమిషాలలోగా అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో పోలీసు శాఖ సమర్థవంతంగా పని చేస్తుందని, స్ట్రాంగ్ రూమ్లు, ఈ.వి.ఎం.ల తరలింపు, చెక్పోస్టుల తదితర అన్ని విభాగాలలో ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా 3 కంపెనీల కేంద్ర బలగాలతో 24/7 పర్యవేక్షించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేపట్టాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ (మే 3), సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు ఉపయోగించబడే ఈవీఎంల సిద్ధం చేసే ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం కమిషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఏఆర్ఓ రత్నాకళ్యాణి ని అడిగి తెలుసుకున్నారు. ఉదయం అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ను తెరిచి ఈవీఎం కమిషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# నిర్మల్ చరిత్ర పుస్తక రచయిత అనారోగ్యంతో మృతి

**నిర్మల్ (మే 3), సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయులు, రచయిత, ప్రముఖ కవి, నిర్మల్ చరిత్ర పుస్తక రచయిత అంకం రాములు అనారోగ్యంతో గతరాత్రి మృతి చెందారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ మరోపక్క, రచయిత, కవిగా, పాత్రికేయునిగా అందరి మన్ననలు పొందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, అంకం రాములు మృతి పట్ల పలువురు కవులు, కళాకారులు, పాత్రికేయులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**అదిలాబాద్ మే 03 సూర్య మేజర్ న్యూస్**

ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ,రిజిస్టర్లను,శుక్రవారం, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలసి పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఎన్నికల అధికారులను ఆదేశించారు.శుక్రవారం బోథ్‌లోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం,స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం,సహాయ రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తాతో కలసి అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బోథ్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుండి మే8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును,ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ను నిశితంగా పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్‌లు మొత్తం 44 మందిని నియమించడం జరిగిందని తెలిపారు.అనంతరం స్ట్రాంగ్‌రూమ్ ,ఈవిఎం లను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహీల్దార్‌లు సుభాష్, తుకారాం, సత్యనారాయణ, సంతోష్‌రెడ్డి,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమమైన ఫలితాల సాధన అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మే 03, సూర్య మేజర్ న్యూస్ :**

10వ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తమమైన ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో 10 జి.పి.ఎ. సాధించిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, ప్రిన్సిపల్ రజిని లతో కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక ఫలితాలలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు హనిస్వి, రిశిత్ యాదవ్లు 10 జి.పి.ఎ. సాధించారని, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ పాఠశాలలు ప్రజలలో నమ్మకం కలుగజేస్తున్నాయని, ఈ ఫలితాల సాధనకు అధ్యాపక బృందం చేసిన కృషి అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులు వేసవి సెలవులను

## సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,మే 03, సూర్య మేజర్ న్యూస్ :7**

వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, విద్యాశాఖ సమన్వయకర్త సత్యనారాయణమూర్తితో కలిసి రూమ్ టు రీడ్ సంస్థ వారు అందిస్తున్న డయల్ అండ్ లిసన్ ఏ స్టోరీ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, అందుబాటులో ఉన్న వివిధ రకాల మాధ్యమాలు, కౌశలాలను అభివృద్ధి చేసుకోవడానికి ఉ పయోగించుకొని వచ్చే విద్యా సంవత్సరానికి విశ్వాసంతో సిద్ధం కావాలని తెలిపారు. రూమ్ టు రీడ్ సంస్థ వారు అందిస్తున్న డయల్ అండ్ లిసన్ ఏ స్టోరీలో 040-45209722 నంబర్కు డయల్ చేసి ఐ.వి.ఆర్. సదుపాయం ద్వారా ప్రతి రోజు ఒక చక్కటి కథ వినవచ్చని, తద్వారా శ్రవణ, ఆలోచన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ మధు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన

**నిర్మల్ ప్రతినిధి (మే 3), సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్, నీలాయిపేట్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు షీ టీం ఆధ్వర్యంలో శు క్రవారం అవగాహన కల్పించారు. షీ టీం కానిస్టేబుల్ రమాదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల తీసుకునే జాగ్రత్తల గురించి వారికి వివరించారు. చిన్నతనంలో బాల్యవివాహాలు చేయడం సరైనది కాదని చెప్పారు. అపరిచితులు ఫోన్ కాల్స్ చేసి నంబర్స్ అడిగితే ఎటువంటి సమాచారం ఇవ్వద్దని సూచించారు.




### ప్రతి ఒక్కరు ఓటు హక్కును

## వినియోగించుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మే 03, సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.). పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం



జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరుగనుందని, అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు ఎస్.ఎం.ఎస్. ద్వారా అందుతాయని, ఈ నెల 8వ తేదీ వరకు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైన మొదటి రోజున మంచిర్యాలలో 350 మంది, చెన్నూర్లో 30 మంది, బెల్లంపల్లిలో 75 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## .టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్. మంచిర్యాల ఎస్.ఈ.గా ఎన్.శ్రావణ్కుమార్ బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల,మే 03, సూర్య మేజర్ న్యూస్ :**

టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్.మంచిర్యాలఎస్.ఈ.గా ఎన్.శ్రావణ్కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించి జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వరంగల్ జి.ఎం./&ఎం.ఎం./కార్పొరేట్ కార్యాలయం నుండి బదిలీపై మంచిర్యాలకు వచ్చారు.

